# కర్నూలు | నంద్యాల
# వార్త

5 ఏప్రిల్, 2025 శనివారం పేజీలు 4


## సుండిపెంట భూములపై.. క్షేత్రస్థాయిలో.. జేసి ఆరా..!



**శ్రీశైలం ప్రాజెక్టు,ఏప్రిల్04,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం,శ్రీశైలం మండలం,సుండిపెంట గ్రామములో గల భూముల సర్వే వివరాలపై నంద్యాల జిల్లా జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్ క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులతో కలసి ఆరా తీసారు.ముందుగా సుండిపెంట ఎపిజెన్కొ అతిధిగృహం సమావేశ మందిరంలో జెసి విష్ణుచరణ్ ఆధ్యక్షతన శ్రీశైలంప్రాజెక్టు జలవనరులశాఖ ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి, ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి,అసిస్టెంట్ ల్యాండు సర్వే డైరక్టర్ జయరాజు,ఎంపిడిఓ కె.వి.సుబ్రహ్మణ్యం,అటవిశాఖ సబ్‌డిఎఫ్ఓ అబ్దుల్‌రవూఫ్,దేవస్థానం ఈఈ నరసింహారెడ్డి, మండల తహశీల్దార్ శ్రీనివాసులు,శ్రీశైలదేవస్థానం ఏఈ ప్రణయ్,జలవనరులశాఖ ఏఈలు తంగరాజు, చిట్టిబాబు, అటవిశాఖ సెక్షన్ ఆఫీసర్ మధన్‌కుమార్ తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో సుండిపెంటలో గల ఆయా ఏరియాలు ఎక్కడేక్కడ ఉన్నాయి వాటి వివరాలను మ్యాప్ ద్వారా అధికారులను అడిగితెలుసుకున్నారు. సుండిపెంట గ్రామాన్ని టెంపుల్‌సిటిగా అభివృద్ధి పరిచేందుకు ఏపి టూరిజంశాఖకు 50 ఏకరాల భూమిని అప్పగించేందుకు అయా శాఖలు కసరత్తు జరుపుతున్నాయి.ఈ క్రమంలోనే సుండిపెంట గ్రామంలో ఉన్నా భూమి ఎంత విస్తీర్ణం ఉంది, పంచాయితీకి గతంలో 208 ఏకరాల భూమి అప్పగింతపై,దేవదాయశాఖకు సుండిపెంటలో ఎంత భూమి ఇవ్వడం జరిగింది,సుండిపెంట గ్రామములో ఏయేశాఖలు ఎంత భూమి ఇచ్చారు,అవి ఏమే ఏరియాల్లో ఉన్నాయి,తదితర అంశాలపై జేసి ఆరా తీసారు.తదుపరి గాయిత్రిమాత దేవాలయం, డిజిల్‌పవర్‌హౌస్ సమీపంలో పెట్రోలు బంకు,పాల్‌టెక్నిక్ సమీపంలో, పాత సుండిపెంట వెనుక భాగంలో, పూర్ణనంద స్వామి అశ్రమం ఏరియాల్లో తదితర ఏరియాల్లో జేసి అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో కలియతిరిగి పరిశీలించారు. సుండిపెంటగ్రామ అబివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద కనబరుస్తూ సమాచార నివేదికను తెప్పించుకునేందుకు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ వడివడిగా అడుగులు వేయడం సుండిపెంట గ్రామానికి శుభపరిణామంకు చేరువలో ఉండడం హర్షించదగ్గ విషయం.

## పారిశ్రామిక వేత్తలకు ప్రొత్సాహం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఇప్పటికే రూ.8.5 లక్షల కోట్లు మనరాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చాం**

**- రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీ తీసుకువచ్చామని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి మన రాష్ట్రానికి రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మ ంత్రి టీజీ భరత్, ఎంఎస్ఎంఈ సెర్ప్ ఎన్ఆర్ఐ ఎంపవర్ మెంట్ రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌లు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి మరియు ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యచరణ మార్గదర్శకాలను మంత్రులు భరత్, శ్రీనివాస్‌లు విజయవాడ నగరంలోని ఓ ప్రైవేట్ హాటల్‌లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామికవేత్తలు పారిపోయార న్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెటా ్టల్సిందిగా ఆహ్వానిస్తున్నామని వారికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఎంఎస్ఎంఈ సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈడిసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌రావు, ఏపీటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గద్దం శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్‌యార్డు స్థలం కొట్టేయడానికి.. ఓ ప్రజాప్రతినిధి ప్రయత్నాలు..!?

- స్థలం మాదే అని హైకోర్టులో రిట్
- 8.5ఎకరాల స్థలంపై కన్నేసిన ప్రజాప్రతినిధి
- కలెక్టరు కార్యాలయం ఏర్పాటుకు ఎందుకునో చెప్పారు..!







**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా కావడంతో కోట్లు విలువచేసే స్థలాలపై కబ్జాదారుల కన్నేశారు. ఎలాగైనా సొంతం చేసుకునేందుకు శతప్రయత్నాలు చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేసేందుకు బుల్‌డోజర్లకు పనిచెబుతున్నారు. స్థలాన్ని చదును చేసి నకిలీ పత్రాలు సృష్టించి అవసరమైతే భయపెట్టి పబ్బం గడుపుతున్నారు. ఇందులో అసలైన వారికి న్యాయం జరుగడం లేదు. తాజాగా నూనెపల్లెలోని 8.5ఎకరాల మార్కెట్‌యార్డు స్థలంపై ఒక ప్రజాప్రతినిధి కన్ను పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి ఈ స్థలం మాదే అంటూ హైకోర్టులో రిట్‌వేశారని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఇటీవల మీడియా ముందు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే. . .నంద్యాల పట్టణం నూనెపల్లెలో కొన్నేళ్ల క్రితం మార్కెట్‌యార్డు ఏర్పాటుచేశారు. రైతులకు సంబంధించిన లావాదేవీలు అప్పట్లో బాగా జరిగాయి. కాలక్రమేణా టెక్కె మార్కెట్‌యార్డు ప్రారంభం కావడంతో అధికారులు, మార్కెట్‌యార్డు చైర్మన్, సభ్యులు, అక్కడికి మారిపోయారు. నాటి నుంచి నేటివరకు ఆలనాపాలనా కరువైంది. గతంలో పౌరసరఫరాల గోడౌన్‌లో బియ్యం, తదితర వస్తువులు ఉండేవి. నేతలు, అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్‌యార్డు నిర్జీవంగా మారిపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గోడౌన్లకు ఉన్న కిటికీలు, కొన్ని సామాగ్రి చోరీకి గురైనట్లు సమాచారం. నంద్యాల రోజురోజుకు పెరిగిపోవడం జిల్లా కావడంతో స్థలాలకు రెక్కలు వచ్చాయి. మార్కెట్‌యార్డు స్థలం 8.5 ఎకరాలు ఉండటంతో కలెక్టరు కార్యాలయం ఏర్పాటుకు అనువైన స్థలంగా ఉంటుందని జిల్లా అధికారులు భావించినా సరైన మార్గాలు లేవంటూ కొందరు అధికారులు తప్పుదోవపట్టిం చారు. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ.300కోట్లు ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ప్రజాప్రతినిధికి ఈ స్థలంపై కన్నుపడినట్లు తెలుస్తోంది. ప్రజాప్రతినిధి మదిలో ఓ కార్యరూపం దాల్చడం, కొందరు అధికారులు వెనకుండి మద్దతు ఇస్తున్నట్లు సమాచారం. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్లు మార్కెట్‌యార్డు ఆలనా పాలనా మరిచిపో వడంతో మందుబాబులకు, పశువులకు ఆవాసంగా మారిందది. మార్కెట్‌యార్డును శుభ్రపరచకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్నా అధికారులు, నాయకులు అటువైపు వెళ్లిన దాఖలాలు లేవు. ప్రతి శనివారం పశువుల సంతను మాత్రం ఏర్పాటుచేస్తున్నారు. పశువుల కట్టడిలో కొందరు అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఆ ప్రజాప్రతినిధి ఈ స్థలం మాదే అంటూ తప్పుడు పత్రాలు సృష్టించి రిట్ పిటిషన్ వేసినట్లు తెలుస్తుంది. అధికారులు ఇప్పటికైనా కోట్లవిలువచేసే స్థలంపై ప్రత్యేక ధృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విభజనచట్టంలోని సమస్యలు పరిష్కరించాలి

**- కేంద్రహోం మంత్రిని కోరిన ఎంపి శబరి**

**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**



రాష్ట్రవిభజన చట్టంలోని సమస్యలు త్వరగా పరిష్కరించాలని నంద్యాల ఎంపి, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డిశబరి కేంద్రహోంశాఖా మంత్రి అమిత్‌షాను కోరారు. ఢిల్లీలోని పార్ల మెంటు ఆవరణంలో గురువారం అమిత్‌షాను ఎంపి బైరెడ్డిశబరి మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర విభజన వల్ల రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల అయ్యేలా చూడాలని ఆమె కేంద్రమంత్రిని కోరారు.

## మంత్రి బిసిని మర్యాదపూర్వకంగా కలిసిన

**: ఎంఎల్‌సి బీదరవీంద్ర, ఎంఎల్‌ఏ కావ్యక్రిష్ణారెడ్డి**



**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి బీదరవీంద్ర, కావలి ఎంఎల్‌ఏ కావ్యకృష్ణారెడ్డిలు గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డిని తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. రాష్ట్ర అభివృద్ధి, పలుఅంశాలపై వారు మంత్రితో చర్చించారు. అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి వారికి భరోసా ఇచ్చారు.

## నకిలీ విత్తనాలతో.. మోసపోయిన కౌలు రైతులు

- తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులు
- బలవంతంగా విత్తనాలు అంటగట్టిన ఏజెంట్
- రూ.7 లక్షలు నష్టపోయిన రైతులు
- చేతులెత్తేసిన కంపెనీ యాజమాన్యం
- ప్రభుత్వమే కరుణించాలంటున్న బాధిత రైతులు





**మంత్రాలయం,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:**

అమాయక రైతులను ప్రతిఒక్కరు మోసం చేసేవారే. వారి అమాయ కత్వాన్ని అలుసుగా తీసుకొని మాయమాటలు చెప్పి ఏదోవిధంగా రైతులను ప్రతి నిత్యం మోసం చేస్తూనే ఉన్నారు.ఇందులో మధ్యద ళారుల తీరు మరీఘోరంగా తయారయ్యింది. వీరు రైతులను నిట్టనిలువునా మోసం చేస్తున్నా అడిగేవారు కరువయ్యారు. రైతులకు రూ.లక్షల్లో నష్టం వాటిల్లినా స్పందించే నాధుడు లేడు.ఇందులో భాగంగానే మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన రైతులు మధ్య దళారుల మాటలు నమ్మి నిలువునా మోసపోయారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన సుగాలి పరమేష్ నాయక్,గణపతి నాయక్ అనే ఇద్దరు రైతులు మొక్కజొన్న విత్తనాలు ఇచ్చిన వారినినమ్మి తీవ్రంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.వగరూరు గ్రామానికి చెందిన అన్వర్‌భాష అనే మధ్యదళారి 2024 అక్టోబర్‌లో మా గ్రామానికి వచ్చాడన్నారు.మా పొలాలను గమనించి నల్లరేగడి భూముల్లో మేముఇచ్చే యూపిఎల్ కంపెనీవారి మొక్కజొన్న విత్తనాలు బాగా పండుతాయని,దిగుబడి కూడా అశాజనకంగా వస్తాయని చెప్పినట్లు పేర్కొన్నారు.ఇందుకు విత్తనాలు,క్రిమిస ంహారక మందులు,కూలీలకు డబ్బులుకూడా మేమే ఉచితంగా చెల్లిస్తామని నమ్మబాలికారు.అయితే మొక్కజొన్న పంటను కూడా క్వింటానికి రూ.3500 చొప్పున కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా పంట దిగుబడి రానిపక్షంలో మీకు నష్టపరిహారం కూడా చెల్లిస్తామని చెప్పినట్లు వెల్లడించారు.మధ్యదళారి మాయమాటలు నమ్మిన ఇద్దరు రైతులు పంటను సాగుచేయడానికి ఒప్పందం చేసుకున్నారు.పరమేష్‌నాయక్ 2.60 ఎకరములు కౌలుకుతీసుకొని మొక్కజొన్న పంట సాగుచేయగా,గణపతి నాయక్ మాత్రం తనకున్న 4 ఎకరముల పొలంలో మొక్కజొన్న పంటను సాగుచేశాడు.అయితే మొక్కజొన్న పంటమాత్రం అనుకున్న దిగుబడి రాలేదన్నారు.పొలంలో కనీసం కంకులు కూడా ఏర్పడలేదన్నారు. ఇందుకుగాను పరమేష్‌నాయక్ సుమారు రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టగా,గణపపతి నాయక్ 4 ఎకరములకు గాను రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు.ఏజెంట్ అన్వర్‌భాషకు తమపంటను చూపించగా మీరు సక్రమంగా పంటకు నీరు కట్టలేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.కంపెనీ యాజమాన్యం చేతులెత్తేశారన్నారు. కావునప్రభుత్వ వ్యవసాయ అధికారులు స్పందించి నకిలీ విత్తనాలను అంటకట్టిన దళారీపై చర్యలు తీసుకొని మాకున్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఆదమరిస్తే.. అంతే సంగతులు..!

**- కూలిన కల్వర్టు - కోతకు గురైన రహదారి**

**రుద్రవరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**





నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉన్న రుద్రవరం-యర్రగుడిదిన్నె గ్రామాల మధ్య ఉన్న పంచాయతీరాజ్ రహదారి నిర్వహణ సక్రమంగా లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్.కొత్తూరు గ్రామసమీపంలో కల్వర్టు కూలిపోయి చెట్లు మొలిచిన పట్టించుకునే వారే కరువయ్యారు. రహదారి ఇరువైపుల కోతకుగురై ప్రమాదకరంగా మారి అభద్రత నడుమ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.. ఈ రహదారిలో వాహనాల రాకపోకల రద్దీ ఉండటంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటుచేయ కపోవడం నిర ్లక్ష్యానికి దర్పణం పడుతున్నదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కూలిన కల్వర్టును, కోతకుగురైన రహదారి మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## నీరు నిల్.. మద్యం ఫుల్..!

- ఇది గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి





**ఆలూరు మండలంలో..**

ఏగ్రామంలో చూసినా నీటికొరత ఎక్కువగానే ఉంది. అయితే ఏ గ్రామం చూసినా మద్యం ఫుల్‌గా దొరికే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నికల సమయంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు గ్రామాల్లో మద్యం దుకాణాలు లేకుండ చేస్తామని పలురకాల హామీ లిచ్చారు. ఆ హామీలు నీటిబుడగల్లాగ మారిపోయాయని స్థానికులు విమర్శిస్తున్నారు. రానున్న ఎండాకాలంలో ఆలూరు రూరల్ ప్రాంతంలో ఏ గ్రామం తీసుకున్నా.. నీటికొరత ఎక్కువగానే ఉంది. మద్యం మాత్రం గొందికి ఒక బెల్టుషాపు ప్రకారం అందుబాటులో ఉంది. ఇదేమని గ్రామంలో మహిళలు బెల్టుదుకాణాలు నిర్వహించే వారిని అడిగితే మాకు అధికారపార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయని, మీరు ఏమిచేస్తారని విమర్శించే వారిపై దురుసుగా వ్యవహరిస్తున్నారని మహిళలు వాపోతున్నారు.

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

ఎన్‌డిఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్నిరంగాల్లో ముందుండే విధంగా చూస్తారని ఎన్నో ఆశలు పెట్టుకుని జనసేన, టిడిపి, బిజెపిలకు ఓట్లువేసి గెలిపించినా ఇచ్చిన హామీలు ఏమయ్యాయో ఇప్పటికి అర్థం కాలేదని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఉన్న మద్యం బెల్టు షాపులను నివారించి అన్ని విధాలుగా మహిళ లను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని భరోసా కల్పించి ఇచ్చిన హామీలు నెరవేర్చినప్పటికి గ్రామాల్లో ఎండాకాలం వచ్చిందంటే కురుకుంద, హరికేర, అగ్రహారం, హత్తివెలగల్, పులేబీడు, తదితర గ్రామ మహిళలు తాగునీరు దొరకడం లేదు గాని వీధికొక బెల్టుషాపు ఏర్పాటుచేసుకుని మా కుటుంబాలను నాశనం చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేసు _న్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామ గ్రామానికి వేలంపాట పెట్టి ఇంత మొత్తం చెల్లిస్తే బెల్టుషాపులు పెట్టుకోవచ్చు నని గ్రామంలోని కూటమినాయకులు చెబుతున్నారని ఆయా గ్రామస్తులు వాపోతు న్నారు. ఉదాహరణకు నెలక్రితం హాలేబీడు ఉరుసులో గ్రామసర్పంచ్, కూటమినాయకులను తాగడానికి నీరు లేవని అడుగగా సర్పంచ్ నిధులు ఏమి లేవని, ఏమిచేయలేమని మహిళల దగ్గర కూటమినాయకులు ఆరోపించడంతో ఏమి తోచక కొందరు సొంతడబ్బుతో టా ్యంకర్లు ఏర్పాటుచేసుకుని నీరు తెచ్చుకున్నట్లు సమాచారం. అలాగే కరిడిగుడ్డం గ్రామంలో అక్కడ రథోత్సవం జరుగుతుండగా బంధువులకు నీరు అందించలేక ఇబ్బంది పడ్డామని, ఒక వైపు రథోత్సవం జరుగుతుండగానే మద్యం ఏరులై పారుతున్న కూడ అటు అధికారులు, నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమని కరిడిగుడ్డం గ్రామస్తులు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఎస్‌సి,ఎస్‌టి, బిసి కూలీలకు చెందిన వారు అధికంగా ఉన్నారని ఆలూరు మండలంలో నూటికి 60శాతం ప్రతినిత్యం కూలీకి వెళ్లి జీవించే వారు ఉన్నారు. మా భర్తలు కూలీపనికి వెళ్లి డబ్బులు తెస్తేనే కుటుంబం గడస్తుంది. అయిన వచ్చిన కూలీ డబ్బుతో గ్రామాల్లోని మద్యం దుకాణాలకు వ్యయం చేస్తుండటం కనీస అవసరాలు తీర్చకుండ ఆర్తనాదాలకు గురిచేస్తున్నారని మహిళలు ఆవేశంతో మండిపడతున్నారు. గ్రామాల్లో ఇన్ని మద్యం దుకాణాలున్నా సంబంధిత అధికారులు, పోలీసులు ఏ గ్రామంలోని మద ్యం దుకాణాలు తొలగించేందుకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని మహిళలు ఎక్సైజ్ పోలీసు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లోని మద్యం దుకాణాల్లోని మద్యం సేవించి ఇంటికి వచ్చి కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టే భర్తలను వదిలి పుట్టింటికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని మహిళలు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్, పోలీసు అధికారులు మా గ్రామాల్లోని బెల్టుషాపులపై దృష్టిసారించకపోవడం బాధాకరమని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలపై దృష్టిసారించి బెల్టుషాపులు నిర్వహిస్తున్న వరిపై చర్యలు తీసుకుని కుటుంబాలను నిలబెట్టాలని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎస్ఐ వివరణ:** ప్రతిరోజు సిబ్బందితో ప్రతి గ్రామానికి వెళ్లి నాటుసారా, బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై దాడులు చేసి కఠినచర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ ఎస్ఐ నవీన్ ప్రభాతవార్తకు తెలిపారు. ప్రతి గ్రామంలో నవోదయం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కొందరు అక్కడక్కడ నాటుసారా, బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని వారిపై దృష్టిపెట్టామన్నారు. తప్పక వారిని పట్టుకుని కేసు నమోదు చేసి బెల్టుషాపులు నివారణకు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## 5న శ్రీశైలంలో స్వర్ణరధోత్సవం..!

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్04,ప్రభాతవార్త**



లోక కల్యాణార్ధం ప్రతీ మాసంలో ఆరు ద్రా నక్షత్రం రోజున శ్రీస్వామిఅమ్మవార్ల స్వర్ణరధోత్సవం జరిపించబడుతోంది.కాగా ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకోని ఉదయం ఈ స్వర్ణ రధోత్సవం గంగధర మండపం నుండి నందిమండపం వరకు తిరిగి నందిమండపం నుండి గంగాధర మండపం వరకు ఈ స్వర్ణరధోత్సం జరుగనున్నది. ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకోని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసకపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేషపూజలు నిర్వహించబడుతున్నాయి.అనంతరం స్వర్ణరధోత్సవం జరిపించబడుతుంది.కావున భక్తులందరు కూడా ఈ స్వర్ణరధోత్సవంలో పాల్గొని తరలించగలరని కోరడం జరుగుతుంది.

## సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**- సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్‌డే నిర్వహణ**

**- జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా**

**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్‌డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న 10మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్‌పికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లాఎస్‌పి సిబ్బంది సమస్యలను విని పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్‌సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్‌డేలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేయవచ్చునని ఎస్‌పి సూచించారు. విధినిర్వహణలో సిబ్బంది సతమతమవకుండ వారిసమస్యలు తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయడమే లక్ష్యమని అధిరాజ్‌సింగ్‌రాణా తెలియజేశారు.



# దళిత మహిళపై స్థలంపై.. కన్నేసిన కబ్జాదారుడు..?

: భర్త లేని సమయంలో వచ్చి దౌర్జన్యం?
: స్థలం కొన్నానని దౌర్జన్యం- ఇంటిలోకి వస్తువులు బయటకు
: కులంపేరుతో దూషిస్తు అవమానం?
: కబ్జాదారుడి నుండి కాపాడాలని దళిత మహిళ మొర

నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్తప్రతినిధి



నంద్యాల జిల్లాఅయినప్పటి నుండి ఇక్కడ కబ్జాదారులు బెదడ అదికము అయ్యాయి పేదల స్థలాలే కబ్జా చేయడమే ధ్యేయంగా పెట్టుకుని కబ్జా చేసి అందులో ఉన్న వారిని భయభ్రాతులకు గురి చేసి వారిని నానా దుర్భాషలాడు కులం పేరుతో దూషిస్తున్న సంఘటనలు జరుగుతున్నా అదికారులు, ప్రజాప్రతినిదులు చూస్తున్నారే తప్ప న్యాయం జరుగడమే లేదు అలాంటి సంఘటన నంద్యాల పట్టణంలోని నందమూరి నగరులో జరుగుతోంది. వివరాలోకి వెల్లితే దళిత కులానికి చెందిన పుష్పావతి కి నంద్యాలలోని నందమూరి నగరులో ప్రభుత్వం2007లో ప్లాటు నుంబరు 1307 ప్లాటును ఇచ్చింది అందులో అమె ఇల్లు నిర్మించుకుంది. ఇంటి నెంబరు 193-2 అందులో నివాసముంటుంది. అమె భర్త లారీ డ్రైవరుగా పని చేస్తు జీవనము సాగిస్తునా న్నరు. అయితే 2017 సంవత్సరము మిడుతూరు నివాసి భూస్వామి అల్తాఫ్ అనే వ్యక్తి నా భర్త లేని సమయంలో మా స్థలం వద్దకు వచ్చి నేను పని చేసుకుంటుడగా ఈ స్థలం నేను కొన్నానుఈ స్థలం నాది అంటూ మీరు ఎందుకు ఇక్కడ ఉన్నారు అని అడుగగా ఇదిమాస్థలం మాకు ప్రభుత్వం కేటాయించిన స్థలం అని నేను ఎదురుగా చెప్పానని నాకే ఎదురుగు సమాదానము చెప్తావా అని కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ ఇంట్లోని సామాను బయట వేసేందుకు ప్రయత్నించగా చుట్టు ఉన్నవారు ఉందుకాలా చేస్తున్నారని ప్రశ్నించగా ఈ స్థలాన్ని నేనుకొన్నాను అక్కడున్నావారు మీకేమైనా అదారాలు ఉన్నాయాని ప్రశ్నించగా అక్కడి నుండి వెళ్లిపోయాడని అమె చెప్పారు.నా భర్త లారీ డ్రైవరుగా పని చేస్తు జీవనము సాగిస్తున్నాం ఇటీవల నాల్గు రోజులు క్రితము నా భర్త లారీకి వెళ్లిన సమయంలో చూసి అల్తాఫ్ మళ్లి మా ఇంటి వద్ద ఉన్న అడవాళ్లను బెదిరించడము బూతులు తిట్టడం సామానులు బయట వేస్తానని ఇష్టానుసారంగా మాట్లాడడం నాభర్త లేని సమయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయారు. ఈస్థలం మీకు జీవనాదారము ఒక వేళీ స్థలాన్ని మీదే అంటున్నా అల్తాఫ్ కబ్జా చేస్తే మీా కుటుంబు మొత్తం అత్మహత్య చేసుకుంటామని అమె రోదించారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కోసిగి వాసి ఎన్నిక..

- ఆదోని న్యాయవాదుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా జే.వెంకటేశ్వర్లు..

కోసిగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



ఆదోని కోర్టు న్యాయవాదుల అసోసియేషన్కు జరిగిన ఎని న్నికల్లో కోసిగికి చెందిన జక్కనగేని వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు..బార్ కౌన్సిల్కు సంబందించి న్యాయవాదులు పోటీ చేయగా అందులో ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వరు ్లకు 186 ఓట్లతో న్యాయవాదులు మద్దతు తెలిపారు.. దీంతోబార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా వెంకటేశ వ్రర్లు గెలుపొందినట్లు జక్కనగేని వెంకటేశ్వర్లు తెలిపారు..కోసిగి గ్రామానికి చెందిన జక్కనగేని వెంకటేశ్వర్లులాయర్ కోర్సు చేసి ఆదోని కోర్టులో న్యాయవాదిగా ఉంటు పలు కేసులను వాదించి పలువురికి న్యాయసేవలను అందించారు..కాగా వీరి సేవలకుగానూ బార్ న్యాయవాదుల సంక్షేమ సంఘం(బార్ కౌన్సిల్)లో సభ్యునిగా ఉంటూ ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎని న్నికల్లో ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు..కోసిగికి చెందిన న్యాయవాది గెలుపు పట్ల కోసిగిలోని పలువురు జె.వెంకటేశ్లర్ల్లను అభినందించారు..న్యాయసేవలను అందించే విషయంలో అందరికి న్యాయం జరిగేలా చూడాల్సి బాధ్యత ఉందని వెంకటేశ్వర్లు అనా న్నరు..

## స్వయం సహాయక సంఘాలు జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలి

- విఓఏలకు రెండోరోజు శిక్షణ తరగతులు - ఏపిఎం శ్రీనివాసులు



**పెద్దకడుబూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే స్వయం సహాయక సంఘాలు జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా విలేజ్ బుక్ కీపర్లు కృషి చేయలని ఏపిఎం శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో విఓఏలకు రెండోరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ,ఆయా బ్యాంకుల నుండి రుణాలు పొందే డ్వాక్రా మహిళలు గ్రామాల్లో చిన్న తరహా వ్యాపారాలు చేసుకునేలా విఓఏలు చూడాలన్నారు. రుణాల్లో ప్రభుత్వం ఇచ్చే సబ్సీడీ పొంది మిగతా రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లి ంచాలన్నారు. స్వయం సహాయక సంఘాల అభివృద్ధిలో విఓఏలు, ఏనిమినేటర్లది కీలకపాత్ర ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై విఓఏలు గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మూడురోజుల శిక్షణలో తెలుసుకున్న విషయాలను విఓఏలు గ్రామాల్లో డ్వాక్రా సంఘాల సభ్యులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విఓఏలు,సిసిలు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

: మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ



**హోళగుంద ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** గ్రామంలోని ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటి పన్నులు కొళాయి పన్నులు ఇతర షాపులు పనులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడు అందించాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ గ్రామంలో కొళాయి పన్ను గాని ఇంటి పన్ను గాని చెల్లించిన తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని వారు తెలిపారు ఈ పన్నులు ద్వారా గ్రామంలోని పంచాయతీ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు లభిస్తుందని వారు పేర్కొన్నారు గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు తడి చెత్త పొడి చెత్త వేరే బకెట్లో గాని కవర్లో గాని నింపి పంచాయతీ ట్రాక్టర్ గాని ఆటో గాని వచ్చినప్పుడు వాటిలో వేయాలన్నారు అధికారులు ఫోన్ ద్వారా తమ ఇంటి దగ్గర చెత్త సేకరణ పంచాయతీ సిబ్బంది వస్తున్నారా అంటే దానికి మీరు సమాధానం చెప్పాలనీ సూచించారు

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**హోళగుంద ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** హోళగుంద మండల పరిధిలోని గెజ్జహళ్లి గ్రామంలోనీ సైబర్ స్మార్ట్ ప్రోగ్రాంను ఎస్సై దిలీప్ కుమార్ నిర్వహించరు సైబర్ నేరాల గురించి వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి ప్రజలకు తెలియజేశారు, ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు మరియు రోడ్డు ప్రమాదాలు వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు వేసవికాలంలో దొంగతనాల పట్ల జాగ్రత్తలు వహించాలని ప్రజలకు వివరించారు గ్రామంలోని ఎవరైనా అక్రమ మద్యం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు గ్రామంలోని వడ్డే కాడ సిద్ధప్ప అనే వ్యక్తిని కర్ణాటక మద్యం 65 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వారు తెలియజేశారు

## నిమ్న జాతుల ఆశజ్యోతి బాబు జగజీవన్

ఆదోని ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



నిమ్న జాతుల ఆశజ్యోతి బాబు జగజీవన్ రామ్ ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలస్వామి అన్నారు. జయంతిని పురస్కరించుకొని ది ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలస్వామి మాట్లాడుతూ 40 సంవత్సరాలు పాటు రాజకీయ అనుభవం కలిగిన మహా వ్యక్తి నాలుగవ ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి నిమ్న జాతుల ఆశాజ్యోతి అని వివరించడం జరిగింది కార్మిక శాఖ మంత్రిగా నీటిపారుదల రక్షణ ఆహార తదితర ఎన్నో శాఖలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది 1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజనీతి శాఖ అధిపతి డాక్టర్ ఎం అయ్యప్ప మాట్లాడుతూ 1952 సాధారణ ఎన్నికలు మొదలుకొని 1986 వరకు దేశ రాజకీయాలలో మంచి స్థానాన్ని సంపాదించి పార్లమెంటు సభ్యునిగా మంత్రిగా రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా మహోన్నత వ్యక్తి అని వివరించారు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుడని ప్రశంసించారు.ఆర్థిక శాఖ అధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ ఆధ్యాపకులు వెంకటరామిరెడ్డి గోపాల్ రెడ్డి ఎల్లప్ప విరుపాక్షప్ప నిఖిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు

## దేవాలయానికి 60 వేల రూపాయల విరాళం



**ఆదోని రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండలం పరిధిలో పెద్దహరివనం గ్రామంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్న శ్రీ మను మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఆధ్వర్యంలో పెద్దహరివనం గ్రామం బీజేపీ నాయకులు బి.వాల్మీకి రాగప్ప టి.మల్లికార్జున రెడ్డి,చోటు బాయ్ తమ సహాయాన్ని అందించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించగా,దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా 60వేల రూపాయలు అందజేశారు.భక్తుల సేవలో తమ పాత్రను పోషించగలిగినందుకు బి.వాల్మీకి రాగప్ప,మల్లికార్జున రెడ్డి,చోటు బాయ్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం భక్తుల నమ్మకానికి, ఆధ్యాత్మిక శాంతికి మార్గదర్శకంగా నిలుస్తుందని,భవిష్యత్తులో మరిన్ని దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జె.మల్లి స్వామి,జి.నాగరాజు,ఎం.రఘురాం,నర్సోజీ రావు,గురురాజ,జెసిబి వలి,ఎన్ బసవరాజ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## వెల్దుర్తి వీరన్నగట్టుపై వన్నూర్షావలి ఉరుసు

వెల్దుర్తి,ఏప్రిల్4,ప్రభాతవార్త

వెల్దుర్తి గ్రామ సమీపంలోని వీరన్నగట్టు కొండపై వెలసిన వన్నూర్షావలి స్వాములు జలాలివల్లి స్వాముల దాసుడైన ముస్తకీమ్ అలీషా ఖలీఫా రఫాయి దర్గా ముజాఫర్ ఉరుసు మహోత్సం ఈనెల9 నుంచి 11వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈనెల9న బుధవారం శ్రీ స్వాముల వారి గంధం,10న గురువారం ఉరుసు మహోత్సం(నిరుపేదలకు అన్నదానం),11న శుక్రవారం శ్రీ స్వాముల వారి కిస్తీబండి ఊరిలో ఊరేగింపు చేయబడునన్నారు.ఈ ఉరుసు మహోత్సవం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాలకు భక్తులు,గ్రామ ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీర్వాదాలు పొంది వారి అనుగ్రహానికి పాత్రులవ్వాలని నిర్వాహకులు కోరారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్లను ముస్లీం సమాజం ఎప్పటికి క్షమించదు



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః** టిడిపి సెక్యులర్ పార్టీ అని నమ్మించి ఓట్లు వేయించుకొని బిజెపి ప్రవేశపెట్టిన ముస్లీం గౌరవాన్ని, అస్తులను దోచుకునే బిల్లుకు అమోదం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్లను ముస్లీం సమాజం ఎప్పటికి క్షమించదని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బరగొడ్ల హుసేన్బాషా అన్నారు. శుక్రవారం సిపిఐ, సిపిఎం రైతు సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కలిసి వక్ఫ్ బిల్లు పార్లమెంటు అమోదానికి వ్యతిరేకంగా జాతీయ రైతు సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో కేరళ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రసాద్, సీడబ్ల్యుసీ మెంబర్ రఘువీరారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగటి లక్ష్మినరసింహా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బరగొడ్ల హుసేన్బాషా, శంషుల్ హాక్, గౌస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా బరగోడ్ల వుసేన్ బాషా మాట్లాడుతూ నిన్న వక్ఫ్బిల్లు అమోదం తీ వ్రంగా వ్యతిరేకిస్తు రాష్ట్రంలో ఉన్న టిడిపి ముస్లీం ఎమ్మెల్యేలు, నాయకులు చిత్తశుద్ది ఉంటే తక్షణమే పార్టీకి, పదవులకు రాజీనామా చేయాలన్నారు. వందల సంవత ్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న వక్ఫ్బోర్డు అస్తుల కంటే మీ పదవులు ముఖ్యమా అని ప్రశ్నించారు. మహారాష్ట్రకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు జెడియు పార్టీకి రాజీనామా చేసి నితీష్కుమార్కు బుద్ది చెప్పె విధంగా వ్యవహారించారన్నారు. అదేవిధంగా టిడిపికి బుద్ది వచ్చేవిధంగా ముస్లీం ఎమ్మెల్యేలు వ్యవహారించాలని ఆయన తెలిపారు.

## ఈనెల7న సిద్దనగట్టులో గిరక బండి పోటీలు

వెల్దుర్తి,ఏప్రిల్4,ప్రభాతవార్త

మండలంలోని సిద్దనగట్టు గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఈనెల7న ఒక్క బండి గిరక పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు,నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల6న ఆదివారం సీతారాముల కళ్యాణం అశేషభక్తజనుల నడుమ వేదమంత్రాలతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈనెల7న సోమవారం గిరక బండి పోటీలు నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి రూ.20వేలు(దాత తిరివీధి రమేష్(టివిఎస్),రెండవ బహుమతి రూ.15వేలు(దాత చింతలపల్లి (శ్రీరాములు),మూడవ బహుమతి రూ.10వేలు(దాత గణేష్),నాల ్గవ బహుమతి రూ.5వేలు(దాత రామసుబ్బారెడ్డి)చే విజేతలకు అందజేస్తామన్నారు.ఈనెల6,7 తేదీలలో భక్తులందరికి,రైతులకు దాత యం.రవీంద్రారెడ్డిచే అన్నదానంను ఏర్పాటుచేస్తున్నామన్నారు.పోటీలలో పాల్ ్గను వారు 9603918024,9505631989 అను నెంబర్లకు సంప్రదించాలని,ఎంట్రీ ఫీజు రూ.500 రుపాయలు ఉదయం 7గంటల నుంచి 9గంటలలోపు చెల్లించి చీటి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాలకు గ్రామపెద్దలు,గ్రామస్తులు.చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పాఠశాల విద్యార్థులకు ఆటస్థలానికై 10 సెంట్లు స్థలం ఇప్పిస్తాం

- మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్గౌడ్



**వెల్దుర్తి,ఏప్రిల్4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని హరిజనవాడ ఎంపిపిఎస్ పాఠశాలలో పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ. జ్ఞానేశ్వర్ గౌడ్, పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్,ఎంఇఓ-1 ఇందిర, ఎంఇఓ-2 రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.పాఠశాలలో అన్నిరకాల మౌలికవసతులు ఉన్నాయని హెచ్ఎం,ఉపాధ్యాయులు వివరించారు.అయితే ఆటస్థలం లేదని తెలుపగా స్పందించిన మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్గౌడ్ పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో పాఠశాల సమీపంలోని ప్రభుత్వ భూమిలో 10సెంట్ల స్థలాన్ని విద్యార్థులకు ఆటస్థలానికి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్గౌడ్,ఎంఇఓలు ఇందిర,రమేష్లను శాలువ,పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి.సరస్వతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు జలప్రతాప్,హరినాథ్, బడేసాహెబ్, రాము,విద్యార్థుల తల్లితండ్రులు,ఎమ్మార్పీఎస్ నాయకులు సూర్యచంద్ర పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రెండు నక్కలు..బర్రె మృతి



**కొత్తపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః** బావాపురం సమీపంలోని కురుకుంద అలుగు వాగులో నీరు తాగేందుకు వెళ్లె రెండు నక్కలు, ఒక బర్రె మృతిచెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బావాపురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి అనే రైతుకు బర్రె గురువారం మేతకు వెళ్లి రాలేదు. శుక్రవారం బర్రె కోసం రైతు గాలిస్తుండగా గ్రామ సమీపంలోని కురుకుంద అలుగువాగు సమీపంలో బర్రె, రెండు నక్కలు మృత్యువాత పడ్డాయని గమనించారు. గాలి వానకు వాగు సమీపంలో విద్యుత్ వైర్లు తెగిపడడంతో వాటిని తలిగి విద్యుత్ఘాతానికి గురై అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు రైతులు చెబుతున్నారు. సుమారు రూ.50 వేల విలువచేసే బర్రె మృతిచెందినట్లు ఆ రైతు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీసంకల్ప్ పాఠశాలలో ఘనంగా బ్రిలియంట్ మైండ్స్ సైన్స్ ఎక్స్పో



**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని బాలాజీకాంప్లెక్సు నందుగల శ్రీసంకల్ప్ పాఠశాలలో గా బ్రిలియంట్ మైండ్స్ సైన్స్ ఎక్స్పో ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్, ప్రిన్సిపల్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ సుధాకర్ ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని విజ్ఞానమేళా ప్రదర్శనను తిలకించారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక సంబంధిత లఘునాటికలు, నృతా ్యలు, సంభాషణలు, పర్యావరణ పరిరక్షణ, సహజవనరుల వాడకం మొదలైన వాటిని పొదుపుగా వినియోగించాలని అభినయంతో చూపరులను ఆకట్టుకుంటూ సందేశాత ్మకంగా నిలిచాయి. బాబా స్కిట్ ద్వారా మూఢనమ్మకాలను సైన్సు పరిజ్ఞానంతో విశ్లేషణాత్మకంగా తిప్పికొట్టారు. విద్యార్థులు విజ్ఞానమేళాలలో ప్రదర్శించిన హైడ్రోరాకెట్, డ్రోన్కెమెరాస్, 3డి ప్రింటర్, రోషన్ శాటిలైట్, విశ్వం, గ్రహాల ప్రాధాన్యత, మానవుని పరిణామదశలు, ఆదిమానవుడి నుంచి ఆధునిక మానవుడి వరకు జరిగిన పరిణామక్రమాలు, వివిధ రకాల రసాయన పరిశోధనలకు సంబంధించిన ప్రయోగాలు, శాస్త్రవేత్తలు వారి పరిశోధనల విశ్లేషణల, యాసిడ్ రైస్ ప్రాజెక్టు, ట్రైన్ హార్న్ ప్రాజెక్టు, వాటర్ ప్యూరిఫికేషన్, హెర్బేరియం ప్రెస్, ఇలా ఎన్నో ప్రాజక్టులను ప్రదర్శించారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ విజ్ఞా నమేళా ద్వారా అధునాతన సైన్సు పరిజ్ఞా నమునకు సంబంధించిన అధ్భుత విషయాలను వారి పిల్లలతో పాటు వారు కూడ విజ్ఞాన రహస్యాలను తెలుసుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. సుధాకర్ మాట్లాడుతూ వైజ్ఞానిక విజ్ఞానం చాలా ప్రధానమైనదన్నారు. ఇది నిజజీవితంతో ముడిపడి ఉందని, ఎన్నో అన్వేషణల ఫలితమే సైన్సు అని, ఇది కేవలం సబ్జెక్టు మాత్రమే కాదని సందేశించారు. ఈ కార్యక్రమం కనువిందు చేసే ప్రదర్శనలతో విజయవంతంగా ముగిసింది.

## రోడ్లను తవ్వేస్తున్నారు



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని కొన్ని కాలనీల్లో రోడ్లు తవ్వేస్తున్నారని ఆయా కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త కొళాయి కనెక్షన్ కోసం రోడ్డును తవ్వేసి అలాగే వదిలివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తవ్విన రోడ్డును పూడ్చకుండ వదిలివేయడంతో రోడ్డు ఇంకా దెబ్బతింటుదని కాలనీవాసులు వాపోతున్నారు. కొళాయికనెక్షన్ ఇచ్చిన వెంటనే రోడ్డును పూడ్చాలని సూచించిన పరిస్థితిలో మార్పులేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లి ప్రయోజనం శూన్యమని ప్రజలు అంటున్నారు. గతంలో రోడ్లు లేక ఇబ్బందులు పడామని, రోడ్లు వేసిన తర్వాత తవ్వకాలతో రోడ్లన్ని గుంతలమయం అవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఎవరైతే కొళాయి కనెక్షన్ తీసుకుంటారో వారు వెంటనే గుంతలు పూడే ్చలా చర్యలు తీసుకుని అసౌకర్యాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## సచివాలయాలపై వానరాల దాడి

- కిటికీలు తలుపులు లేకపోవడంతో సచివాలయానికి భద్రత కరువు



**రుద్రవరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని 2, 3 సచివాలయాల్లో కోతుల దాడి అధికమైందని సచివాలయ సిబ్బంది శుక్రవారం వాపోయారు. గత ప్రభుత్వంలో లక్షలు వెచ్చించి ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ఉద్దేశంతో సచివాలయాలను ప్రభుత్వం నిరి ్మంచింది. అయితే సచివాలయాలను నిరి ్మంచే కాంట్రాక్టరు మాత్రం ఇందుకు విరుద్దంగా సచివాలయాలను నిర్మించారు తప్ప అందులో మౌలికవసతులను, వెంటిలేటర్లు, కిటికీలకు తలుపులు ఏర్పాటుచేయలేదు. దీంతో అందులో నుంచి కోతులు సచివాయాల్లోకి ప్రవేశిస్తున్నాయి. సచివాలయాల్లోని రికార్డులను, లైట్లను పీకేస్తూ దాడి చేయడానికి వస్తున్నాయని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు సరిగ్గా పట్టించుకోకపోవడంతో ఇలా జరిగిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## ఇచ్చిన లక్ష్యాన్ని ఎనుమరేటర్లు పూర్తి చేయాలి

- మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి
- ముగిసిన ఎనుమరేటర్ల శిక్షణా కార్యక్రమం



**దేవనకొండ, ఏప్రిల్04, ప్రభాతవార్త;** ఇచ్చిన లక్ష్యాన్ని ఎనుమరేటర్లు పూర్తి చేయాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి సూచించారు. మండలకేంద్రమైన దేవనకొండలోని మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవన్లో మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మూడోరోజు శుక్రవారంతో ఎనుమరేటర్ల శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఒక ఎనుమరేటర్ ఆరు చిన్న పొదుపు సంఘాల కుటుంబాల సర్వేలను ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అవసరాలు, అప్పులను ఏ నెలలో ఏ రకమైన అప్పు అవసరమో, ఆ వివరాలను ఎస్ఈఆర్పీలో ఏవిధంగా అప్డేట్ చేయాలనే విషయాలను శిక్షణ ఇచ్చినట్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం నుంచి వారికి కేటాయించిన ఆరు చిన్న సంఘాల సభ్యుల కుటుంబాల వార్షిక ఆర్థిక ప్రణాళిక ప్రకారం వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో దేవనకొండ కొత్త ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ వెంకటేష్నాయక్, ఇన్చార్జి ఏపీఎం నరసన్న, సీసీలు మస్తాన్, ముద్దరంగడు, ప్రభాకర్, స్వామన్న, అకౌంటెంట్ శివ, వివిధ గ్రామాల వీఓఏలు, ఎనుమరేటర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండండి

- సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోండి



**వెలుగోడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః** వెలుగోడు మండలం అబ్దులాపురం, గుంతకందాల గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయఅధికారి పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మండలంలో అకాల వర్షం 56.8 మీ.మీ నమోదు కాక అబ్దులాపురం, గుంతకందాల తదితర గ్రామాల్లో వరి, మొక్కజొన్న, మిరప పంటలు 125 ఎకరాల్లో అకాలవర్షాలకు దెబ్బతిన్నట్లు ఏవో తెలిపారు. భారీ వర్షాలతో పంటపొలాల్లోకి మురుగునీరు చేరినప్పుడు కాల్వల ద్వారా తీసివేయాలి, వర్షాలు పూర్తిగా తగ్గిన తరువాత పైపాటుగా ఎకరాలకు 20 కిలోల యూరియా, 20 కిలోల మురియేట్ అఫ్ పోటాష్ వేసుకోవాలి. పడిపోయిన చేలల్లో వీలైనంత త్వరగా దుబ్బలను లేపి నిలబెట్టి కట్టలుగా కట్టి నష్టనివారణ చర్యలు చేపట్టాలి. అకాలవర్షాల పట్ల అప్రమత ంగా ఉండాలి. పంట కోతలు అనంతరం ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. మామిడి, చీని ఇతర పండ్లతోటల్లో కాప్రాక్సి క్లోరైడ్ ఒక లీటర్ నీటికి 3 గ్రాముల కలిపి పిచికారిచేయాలి. అదేవిధంగా బ్యాక్టీరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సెప్టమైసిన్ సల్పెట్ 0.5 గ్రాములు ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని రైతులను ఏవో కారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రామలక్ష్మి, అఫీసర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మైనర్ తల్లిదండ్రులకు ఎస్ఐ సురేష్బాబు కౌన్సిలింగ్



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 4, ప్రభాతవార్తః** పాములపాడు బస్టాండ్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం ఎస్ఐ సరేష్బాబు వాహనాలు తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఐదుగురు మైనర్లు ద్విచక్ర వాహనం నడుపుతుండగా వారి తల్లిదండ్రులకు పాములపాడు పోలీస్స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కేసులు నమోదుచేసా ్తమని తెలిపారు. జిల్లా ఎస్పీ అదేశాల మేరకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలకు ఆయన మీడియా ముఖంగా తెలిపారు. మైనర్లకు మోటార్ సైకిళ్లు,వాహనాలు ఇవ్వరాదని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ యాగంటి రావేశ్వర్ పాల్గొన్నారు.

## రేడియో ప్రసంగంలో రైతుల కోసం ప్రణాళిక



నందికొట్కూరు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:

కర్నూలు ఆల్ ఇండియా రేడియో కేంద్రం ద్వారా ఇటీవలే అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసిన రైతు బిడ్డ గుజ్జుల శ్వేత రైతుల కోసం అనే ప్రణాళికతో వ్యవసాయంపై విలువైన సలహాలు సూచనలు అంధించారు. రైతుల అభివృద్దే దేశాభివృద్ధి అని ఆమె తెలిపారు. గతంలో కూడ ఈమె తండ్రి గుజ్జుల గౌరీశ్వరనాయుడు రేడియో ప్రసంగం ద్వారా రైతులకు సూచనలు ఇచ్చారు.

# ప్రసవం..గర్భిణీ పోరాటం..!

- పురుడు కోసం ఆసుపత్రికి వస్తే..
- ప్రసవ వేదనతో బాలింత మృతి..
- తల్లిప్రేమకు దూరమైన నవజాత శిశువు...

**కోసిగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

"పురుడు అనేది స్త్రీ దేవుడు ఇచ్చిన గొప్ప వరం..ఈ పురుడు అనేది మహిళకు మరోజన్మ లాంటిది.. ఈలాంటి పురుడు కోసం జన్మ జన్మలుగా ఆ స్త్రీ ఎదురు చూస్తోంది..ఎన్నో కలల గన్న ఆ మహిళకు కలలు కాదు కదా..కనీసం కన్నీళ్లు కూడ రాకుండా చేశాడు దేవుడు.. నెల తప్పినప్పటి నుండి పురుడు పోసుకునే దాకా గర్భిణీగా పోరాటం చేస్తుంది..కాన్పు కోసం వచ్చిన ఆమెకు కష్టాలు ఎదురయ్యాయి. ప్రసవం సుఖాంతం అయితే ఆమె కళ్లలో వచ్చేకన్నీళ్లు పసిబిడ్డపై ఉన్న ఆప్యాతకు ఆనవాళ్లుగా మారుతుంది..దీంతో తాను తల్లి అయినందుకు దేవున్ని మనసులో ప్రార్థిస్తుంది..అయితే ప్రసవ వేదనపడుతూ కాన్పు అయిన మహిళా రక్తహీనతతో, ఫిట్స్ తో బాలింత నాగవేణి(22) మృతి చెందడంతో భువిపైకి వచ్చిన నవజాత శిశువుకు తల్లిప్రేమ కరువైన సంఘటన కోసిగిలో శుక్రవారం కోసిగి ఆసుపత్రిలో చోటు చేసుకుంది"..

తల్లిదండ్రులు రోధిస్తూ తెలిపిన వివరాల మేరకు..కోసిగి మండలం దొడ్డిబెలగల్‌గ్రామానికి చెందిన బోయ నరసన్న, నర్సమ్మల దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు కాగా రెండో కూతురుని ఆదోని మండలం సంతెకూడ్లురు గ్రామ యువకుడికి ఇచ్చి గత రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసారు.. నాగవేణి నెల తప్పింది..అయితే మూడో నెలలో కోసిగి మండలంలోని దొడ్డి బెళగల్ గ్రామానికి తల్లిదండ్రులు తీసుకొచ్చారు.. అప్పటి నుండి భర్త ఒక్కసారి కూడా గర్భవతి అయిన భార్యను చూడడానికి రాలేదని తల్లిదండ్రులు తెలుపుతున్నారు..అంతేకాక బతుకు తెరవు కోసం గర్భవతిని ఇంట్లోనే వదిలి తల్లిదండ్రులు వలస వెళ్లారు..ఇక ఇంట్లో ఉంటున్న గర్భవతినాగవేణి తన ఖర్చుల కోసం తాను కూడా అక్కడే కూలీ



పనులకు వెళ్లేది..గర్భవతిగా ఉన్న సమయంలో సరైన పోషణ లేకపోవడంతో పాటు కనీసంఅంగన్‌వాడీలో కూడా గర్భవతులకు ఇచ్చే రేషన్‌ను ఇవ్వలేదు.. దీంతో రక్తహీనత ఎక్కువైంది..ఎప్పుడు నీరసంగా ఉండేది..ఇకపోతే నెలలు నిండడంతోఈ విషయాన్ని వలసలో ఉన్న తల్లిదండ్రులకు చెప్పింది.. వారు హుటాహుటిన వచ్చారు..నిండు గర్భిణీకి ప్రసవం నొప్పులు రావడంతో గురువారం రాత్రి కోసిగిలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌కు తీసుకెళ్లారు.. అక్కడ ఆర్ఎంపీ చికిత్స చేసి చివరికి చేతులెత్తేశాడు.. దీంతో తెల్లవారు జాము తల్లిదండ్రులు కోసిగిప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు.. నొప్పులు అధికం కావడంతో ప్రసవం కోసం థియేటర్‌లోకి తీసుకెళ్లారు.. ఉదయానే ఆడబిడ్డను ప్రసవించి.. అయితేనీరసం అధికం కావడంతో పాటు ఫిట్స్ కూడా రావడంతో థియేటర్ నుండి బయటికి తీసుకొచ్చే లోపే బాలింత మృతి చెందినట్లు కాన్పు డాక్టర్లు తెలుపుతున్నారు.. కాగా భూమిపైకి వచ్చిన నవజాత శిశువుకు తల్లిప్రేమ కరువైందని, ముఖ్యంగా శిశువుకు ముర్రుపాలు తాపించాల్సిన తల్లి మృతిచెందడంతో శిశువు తల్లడిల్లిపోయింది.. పురుడు సమయంలో జరిగిన తీవ్రమైన పరిణామా మూలంగానే బాలింత మృతి చెందినట్లు బంధువులుతెలుపుతుండగా కాన్పు చేసే డాక్టర్లు సరిగా ఉండకపోవడంతో పాటు సకాలంలో స్పందించడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..కాగా సంబందింత ఆరోగ్య సిబ్బంది ఈలాంటి గర్భిణుల పట్ల శ్రద్ధ కనపరచక పోవడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు అందించే పౌష్టికాహార లోపం కూడా కారణం అయిందని పలువురు విమర్శలు చేస్తున్నారు..ఏది ఏమైనా మాత, శిశు మరణాలు తగ్గించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నా కోసిగిలో మాత్రం అది సహజమైందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు..

## కత్తితో దాడి - ఇద్దరికి తీవ్ర గాయాలు

**బేతంచెర్ల, ఏప్రిల్4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, మద్దయ్య అనే వ్యక్తుల పై అదే గ్రామానికి చెందిన మిడుతూరు ప్రసాదరెడ్డి అనే వ్యక్తి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. వివరాల మేరకు పాత కక్షలను మనసులో పెట్టుకుని 3వ తేది రాత్రి 10గంటలకు ఇంటి వద్ద ఉన్న తండ్రి కొడులైన సుబ్బరాయుడు, మద్దయ్యల పై ప్రసాదరెడ్డి కత్తితో దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఇరువురు బాధితులు కర్నూలులో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన నోడల్ ఆఫీసర్

**మంత్రాలయం,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న పిహెచ్‌సి(ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)ను జిల్లా నోడల్‌ఆఫీసర్ రఘు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సంచార చికిత్సా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి,పుట్టిన బిడ్డ ఎవరుకూడా చనిపోకూడదు అనే నినాదంతో ఆరోగ్య సేవలు అందించాలని మండల వైద్యాధికారిణి గోవిందమ్మను ఆదేశించారు .ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని కోరారు.గర్భిణీలకు పోషకాహారము,రక్తహీనత,ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. చిన్నపిల్లల్లో నిమోనియా,తక్కువ బరువుతో పుట్టడం,శ్వాస ఆడకపోవడం,శరీర ఉష్ణోగ్రతలు సక్రమంగా ఉండకపోవడం,పోషకాహార లోపంతో బాధపడేవారికి కర్నూలు జనరల్ హాస్పిటల్ పౌష్టికాహార పునర్వాస కేంద్రాలకు తరలించాని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి జయంతి,ఆరోగ్య కార్యకర్త సుజాత,ఆశా వర్కర్ సుజాత,ఫ్రాజెక్టనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా కుంభాభిషేకం...

– వాసవీ కన్యకాపరమేశ్వరిమాతకు విశేష పూజలు చేపట్టిన భక్తులు



**ఆదోనిలీగల్, ఏప్రిల్04, ప్రభాతవార్త;** పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవికి శుక్రవారం మహాకుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేకువజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కలశలతో ఊరేగించి కుంభాభిషేకం నిర్వహించారు. మద్యాహ్నం అన్నప్రసాదసేవ, సాయంత్రం విద్యుత్ దీపాలంకరణ, మంగళ వాయిద్యాలతో అమ్మవారి పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్, వేణుగోపాల్, సభ్యులు శ్రీనివాస్, టి.జి.శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 8న పగిడ్యాలలో సీనియర్ విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

**పగిడ్యాల, ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్భంగా పగిడ్యాలలో వెలిసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి తిరుణాలను పురస్కరించుకుని ఈనెల 8వతేదీన సీనియర్ విభాగము వృషభరాజముల బలప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు పగిడ్యాల రైతు సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు మొదటి బహుమతి రూ. 80.000లు రెండవ బహమతి రూ. 60,000లు, మూడవ బహుమతి రూ. 40,000లు, నాల్గవ బహుమతి రూ. 30,000లు , ఐదవ బహుమతి రూ. 20,000లు, ఆరవబహుమతి రూ. 10,000లు దాతల చేతులమీదుగా నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆశక్తిగల వృషభరాజముల యజమానులు ప్రవేశరుసుము రూ. 500లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ, వృషభరాముల యజమానులకు భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. బొబ్బిటి నాగేశ్వరరెడ్డి 9949493857, పుల్యాల శివరామిరెడ్డి 9959342778, రాయపు వెంకటరామిరెడ్డి 7386963854,పుల్యాల శ్రీనివాసరెడ్డి 9866462272 సెల్ నెంబర్లను సంప్రదించాలనీ రైతు సంఘం కమిటీ సభ్యులు కోరారు.

## మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

– వైస్ ప్రిన్సిపల్ డా.బాలస్వామి



**ఆదోనిలీగల్, ఏప్రిల్04, ప్రభాతవార్త;** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రాం సేవలు మరువలేనివని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.బాలస్వామి పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బాలస్వామి ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలపాటు రాజకీయ అనుభవం కలిగిన మహావ్యక్తి నాలుగో ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి బాబుజగ్జీవన్‌రాం అని చెప్పారు. నిమ్నజాతుల ఆశాజ్యోతి అని, కార్మికశాఖ మంత్రిగా, నీటిపారుదల, రక్షణ, ఆహార తదితర ఎన్నో శాఖలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. 1971లో ఇండియా-పాకిస్థాన్ యుద్ధ సమయంలో రక్షణశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్ననరు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజనీతిశాఖ అధిపతి డా.ఎం.అయ్యప్ప, ఆర్థికశాఖ అధిపతి డా.ఎం.రామకృష్ణ, అధ్యాపకులు వెంకటరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎల్లప్ప, విరుపాక్షప్ప, నిఖీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంధకారంలోని గ్రామాలకు విద్యుత్ వెలుగులు



**కొత్తపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని జానాలగూడెం బలపాలతిప్పా పాతసిద్దేశ్వరం గ్రామాల గిరిజనుల ఏళ్ళనాటి కల ఫలించనుంది. గత వారం నుండి గ్రామానికి విద్యుత్ సరఫరా ఇవ్వడంతో ఆ గ్రామాల్లో విద్యుత్ వెలుగులు ప్రకాశించాయి. ఆ గ్రామాల్లో విద్యుత్, రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నా ఆ గిరిజన గ్రామాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టడంతో గిరిజన గ్రామాల అభివృద్ధిపై అడుగులు పడుతున్నాయి. ఆ గ్రామాల్లో 150 కుటుంబాలు శ్రీశైలం జాలాశయం నిర్మాణంలో సర్వం కోల్పోయి నేటి వరకు రహదారి విద్యుత్ సౌకర్యం లేక చేపల వేటాడుతూ అంధకారంలో జీవనం సాగించేవారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతీసుకొని బీటీ రహదారి నిర్మాణం కోసం రూ.4.40 కోట్లు మంజూరు చేయించింది. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రూ.96 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ పనులు చేపట్టారు. గ్రామాల్లో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి సరఫరా ఇచ్చారు. దాంతో గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతి పట్ల శాంతియుత ర్యాలీ

– పాస్టర్ మృతిపై విచారణ జరపాలి – క్రిస్టియానిటీ సంస్థ సభ్యుల డిమాండ్



**మద్దికెర, ఏప్రిల్04, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలో క్రిస్టియానిటీ సంస్థ వారు పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతి పట్ల శుక్రవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పాస్టర్ మృతికి గల కారణాలను వెలికి తీయాలని ప్రభుత్వాన్ని, పోలీసుశాఖను కోరారు. హత్య జరిగి ఉంటే నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాస్టర్లు, క్రిస్టియన్ సంస్థలు, ప్రజలు పాల్గొన్నారు.

## యూనివర్శిటి భూముల కోసం పోరాడిన వారిపై కేసులా..

-ఐసా జిల్లా కార్యదర్శి ఎస్ నాగార్జున




**కర్నూలు విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాయలసీయ యూనివర్శిటిలో అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈకార్యక్రమంలో ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు. జిల్లా కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు. ఈసందరభ్ంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటకి చెందిన 400 ఎకరాల విద్య భూమిని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని విద్యార్థులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వమైనా పతనం తప్పదు. ఒకవైపు మాది ప్రజాస్వామ్య ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డి నేడు హెచ్‌సియూ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఐసా నాయకులపై మరియు విద్యార్థులు, ప్రొఫెసర్లపై కేసులు, లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య అని ప్రశ్నించారు. అక్రమ చర్యలను వెంటనే నిలిపివేయాలని యూనివర్శిటి భూములను విద్యార్థుల కోసమే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఏ యూనివర్శిటి నాయకులు సురేష్, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు నోటిఫికేషన్



**కర్నూలు విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష సిల్వర్ సెట్-2025 నోటిఫికేషన్‌ను క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్, డా.మహమ్మద్ వాహిద్ శుక్రవారం విడుదల చేశారు. ఈసందరభ్ంగా క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్‌చాంబార్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలులోని సిల్వర్ జూబ్లి కో-ఎడ్యుకేషన్ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల 2025 విద్యాసంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సిల్వర్ సెట్-2025 నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. సిల్వర్ జూబ్లి కళాశాలలో ప్రవేశం పొందేందుకు 280 మంది విద్యార్థిని విద్యార్థులకు అవకాశం ఉంటుంది. బి ఏ కోర్సుల్లో 40 సీట్లు, బి కాం జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల్లో 40 సీట్లు, బిఎస్సీలో 120 సీట్లు, బిజడ్‌సిలో 80 సీట్లను సబ్జెక్టుల వారిగా కేటాయించారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లుతో పాటు సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్, సిల్వర్ సెట్ కన్వీనర్ డా.మహమ్మద్ వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలుపై కాలయాపన వద్దు




**నందికొట్కూరు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కాలయాపన వద్దని సిపిఎం నాయకులు సూచించారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం టి.గోపాలకృష్ణ అధ్యక్షత జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారం కోసం సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి నేడు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం పి.4 ద్వారా రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలిస్తామని, బంగారు కుటుంబాలుగా మార్చేందుకు పెట్టుబడిదరులు,కార్పోరేట్ శక్తులు దాతలు సహకరించాలని చెప్పడం ప్రభుత్వం తన భాధ్యత నుండి తప్పుకొని ప్రజలను బిచ్చగాళ్ళగా చూస్తుందన్నారు. ప్రభుత్వానికి చేతనైతే పెట్టుబడుల దారుల దగ్గర పన్నులు వసూలు చేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా స్తానిక సమస్యలపైన మార్చి 8 నుండి మార్చి 28 వరకు సర్వే చేయడం జరిగిందని, పాదయాత్రలు చేసిన సంధర్భంగా అనేక గ్రామాలలో మున్సిపాల్టీలలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పించన్లు, ఇళ్ళ స్థలాలు,రేషన్‌కార్డులు, మంచినీటి తదితర సమస్యలను ప్రజలు సిపిఎం పార్టీ దృష్టికి తెచ్చారని వాటిని పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో పెద్దఎత్తున ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.నగేశ్వరరావు, బెస్తరాజు,కొంగర వెంకటేశ్వర్లు, ఉస్మాన్‌బాష,డి.వి.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్పనాచావ్లా క్రియేటివ్ మైండ్స్ సైన్స్ ప్రాజెక్టు

: రాష్ట్రవ్యాప్త పోటీలో పూర్ణచంద్రకు రెండోస్థానం



**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కల్పనాచావ్లా క్రియేటివ్ మైండ్స్(కెసిసిఎం)సైన్స్ ప్రాజెక్ట పోటీలో నంద్యాల శాంతినికేతన్ స్కూల్ 6వతరగతి విద్యార్థి పి.పూర్ణచంద్ర ప్రతిభ చాటి రెండో స్థానంలో నిలిచారు. ఈ పోటీలో భారతసైన్యంలో వినియోగంలో ఉన్న వివిధ రకాల యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు అనే అంశంపై ప్రాజెక్టు సమర్పించి విశ్లేషణాత్మక అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. రెండోస్థానంలో నిలిచిన పూర్ణచంద్రను శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ సుధాకర్ అభినందించి మెడల్‌తో సత్కరించారు. ఈ విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి ఉందని ఆయన ప్రశంసించారు. విద్యార్థుల నైపుణ్యాలను మరింత పెంపొందించేందుకు ప్రోత్సాహం అవసరమన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థులకు శాస్త్రవిజ్ఞానంపై ఆసక్తిని పెంచి భవిష్యత్ పరిశోధనలకు దారితేసే గొప్ప అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ విజయం పాఠశాల గర్వించదగ్గ ఘనత అని అన్నారు. భవిష్యత్తులో ఇదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్04,ప్రబాతవార్త**

చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున(ఏ రోజుముందుగా వస్తే ఆరోజు)శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది.అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు(కొబ్బరికాయలు,గుమ్మడికాయలు,నిమ్మకాయలు,మొదలైనవి సమర్పించడం)ఈ కుంబోత్సవం జరిపించడం ఆనవాయితి.కుంబోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహరతి సమర్పించడం ప్రదాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకోని మహశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి,ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు పాల్గోన్నారు.

## సైబర్ నేరలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**తుగ్గలి,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:**

పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య,రూరల్ సి,ఐ,పులిశేఖర్ ఆదేశాల మేరకు జొన్నగిరి జడ్పీహెచ్ స్కూల్ నందు విద్యార్థులకు సైబర్ నేరాలపై మంచి చెడులపై ఎస్సై ఎన్.సి.మల్లికార్జున శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు నేడు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అందరు అప్రమత్తంగా ఉండాలని, అన్‌లైన్ ఋణాలపై యువత ఆసక్తి చూపి మోసపోవద్దన్నారు. అలాగే జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చినన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర, మహిళా పోలీసులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : కర్నూలు
రికవరీ సెక్షన్, టి జె షాపింగ్ మాల్, ఎస్‌వి కాంప్లెక్స్ ఎదురుగా, కర్నూలు. ☎ 08518-289282/279/278/292

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 23-04-2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: తేది. 23-04-2025, ఉ॥ 10.30 గం.లకు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 22.04.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

**కెనరా బ్యాంక్, శిరివెళ్ల బ్రాంచ్ (13377), ఫోన్: 9440905412.**

1. ఋణగ్రహీత: M/s R K పేపర్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్ శ్రీ డి రామకృష్ణ.
బకాయి మొత్తం: రూ. 41,47,411.92/- తేది 24.03.2025 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు
కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, శిరివెళ్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, శిరివెళ్ల మండలం, కామినేనివల్లి గ్రామం, సర్వే నెం. 129/1 నందు 5 సెంట్లు బహిరంగ స్థలం. హద్దులు: తూర్పు: రోడ్డు మరియు లక్క కనకరాజు భూమి, పడమర: బోయ టీచర్ తిమ్మయ్య బహిరంగ స్థలం, ఉత్తరం: సత్తార్ ఆనంద్ రెడ్డి బహిరంగ స్థలం, దక్షిణం: జక్క షుల్లయ్య బహిరంగ స్థలం.
రిజర్వు ధర: రూ.3,79,000/- | ధరావత్తు సొమ్ము: రూ.37,900/-

**కెనరా బ్యాంక్, బెలగాల్ బ్రాంచ్ (0846), ఫోన్: 08525-278727, 7382932159**

2. ఋణగ్రహీత: శ్రీ తంబాళి శేఖర్ శర్మ, తండ్రి: టి అయ్యస్వామి మరియు హామీదారు(లు): శ్రీ టి లక్ష్మయ్య, తండ్రి: టి రామన్న.
బకాయి మొత్తం: రూ. 17,35,900/- తేది 24.03.2025 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు
కర్నూలు జిల్లా, సి. బెళగల్ మండలం, పొలకల్ గ్రామం, వార్డు నెం. 2, హెచ్.నెం. 2/15, సర్వే నెం.468/1 నందు 1246 చ॥అ॥లు లేదా 138.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇల్లు యావత్తు. హద్దులు: ఉత్తరం: బోయ రంగన్న గారి కర్రెన్న ఇల్లు, దక్షిణం: తంబాళి రమేష్ గారి ఇల్లు, తూర్పు: మెయిన్ రోడ్డు, పడమర: తంబాళి పెద రామయ్య గారి ఇల్లు.
రిజర్వు ధర: రూ. 12,40,000/- | ధరావత్తు సొమ్ము: రూ.1,24,000/-

**కెనరా బ్యాంక్, ఆలమూరు బ్రాంచ్ (13390), ఫోన్: 9491857011, 9440905425**

3. ఋణగ్రహీత: శ్రీ బుద్ధశెట్టి నాగేంద్ర కుమార్, తండ్రి: నాగశేషు మరియు హామీదారు: శ్రీమతి పత్తి చౌడేశ్వరి, భర్త: సత్యనారాయణ.
తేది. 24.03.2025 నాటికి బకాయి మొత్తం: రూ.6,33,973.22 + తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు
కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, రుద్రవరం మండలం-518543, ఆలమూరు పంచాయితీ, ఆలమూరు గ్రామం, సర్వే నెం.395/9 నందు ఎ. 0.08 సెంట్లు లేదా 387.2 చ॥గ॥లు భూమి. తూర్పు-పడమర: 60 అ॥లు, ఉత్తరం-దక్షిణం: 64 అ॥లు. హద్దులు: తూర్పు: రామలింగం కల్లం, పడమర: బండ్ల రాస్తా, ఉత్తరం: ఇండ్ల రాస్తా, దక్షిణం: బి నారాయణ కల్లం. టైటిల్ హోల్డర్: శ్రీ బుద్ధశెట్టి నాగేంద్ర కుమార్, తండ్రి: నాగ శేషు.
రిజర్వు ధర: రూ. 8,43,000/- | ధరావత్తు సొమ్ము: రూ.84,300/-

**కెనరా బ్యాంక్, ఆదోని-II బ్రాంచ్ (13373), ఫోన్: 9440905408, 08512-253194**

4. ఋణగ్రహీత(లు): శ్రీమతి కరెన్న బరి మల్లమ్మ (ఋణగ్రహీత లేటు శ్రీ. కె. ప్రహ్లాద రెడ్డి, తండ్రి: కె. అయ్యప్ప రెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసురాలు).
బకాయి మొత్తం: రూ. 32,16,134.19/- తేది 24.03.2025 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు
కర్నూలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఆదోని సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఆదోని మండలం, చిన్న హరివనం గ్రామపంచాయితీ,వాటర్ ట్యాంక్ దగ్గర సర్వే నెం.66/ఎ నందు ఎ. 0.10 సెంట్లలోని ఇల్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: రాస్తా, పడమర: గద్వాల్ ఈరమ్మ గారి ఆస్తి, ఉత్తరం: కె వీరేష్ రెడ్డి గారి ఆస్తి, దక్షిణం: కె ప్రహ్లాద రెడ్డి గారి ఆస్తి. కొలతలు: తూర్పు-పడమర ఉత్తరంగా 95 అ॥లు లేదా 28.96 మీ॥లు, తూర్పు-పడమర దక్షిణంగా 99 అ॥లు లేదా 30.17 మీ॥లు, ఉత్తరం-దక్షిణం: 47.50 అ॥లు లేదా 14.48 మీ॥లు. మొత్తం ఏరియా:10.67 సెంట్లు లేదా 511.94 చ॥గ॥లు. గ్రౌండ్ ఫ్లోర్: 85.93 చ॥మీ॥లు, ఫస్ట్ ఫ్లోర్: 85.93 చ॥మీ॥లు.
రిజర్వు ధర: రూ.15,69,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,56,900/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కర్నూలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08518-289298, 7901627027.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 24.03.2025, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# శ్రీరంగనాథుని సన్నిధి - భక్తుల పాలిట పెన్నిధి..!

: 6 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తర్తూరు(జూపాడుబంగ్లా), ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

శ్రీరంగనాథుని సన్నిధి భక్తుల పాలిట పెన్నిధిగా, కోర్కెలను తీర్చే కొంగు బంగారంగా నిత్యపూజలతో వెలుగొందుతూ ప్రతి యేటా జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణలతో భక్తజన భాందవుడిగా శ్రీస్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. కర్నూలు జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు గ్రామంలో వెలసిన శ్రీ రంగనాదజస్వామి దేవాలయం చారిత్రికంగా ప్రసిద్ధి చెందడమేగాక రాష్ట్రంలో కూడా పేరు పొందింది.

**ఆలయ చరిత్ర :** తర్తూరు రంగనాథస్వామికి ప్రత్యేక చరిత్ర వున్నట్లు పూర్వీకులు వెల్లడిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పెబ్బేరు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రెడ్డివారి ఆడపడుచుకు తర్తూరు గ్రామానికి చెందిన దారుట్ల గోత్రం, ఉల్పా వంశ యువకుడితో వివాహమైంది. శ్రీరంగాపురంలో యేటా హోలిపున్నమినాడు వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు తర్తూరు నుంచి ఆ అమ్మాయి వెళ్లేది. అక్కడ పుట్టింటివారు ఆమెకు వడిబియ్యం పోయడం, ఆ బియ్యంలో సాంప్రదాయంగా ఒక అమ్మాయి రూపం కలిగిన చెక్కబొమ్మను పెట్టేవారట. వడిబియ్యం తీసుకుని వచ్చి, అత్తవారింట్లో విప్పిచూడగా ఆడబొమ్మ మగబొమ్మగా మారేదని పెద్దలు చెబుతారు. వడిబియ్యంలో మగబొమ్మ వుండడాన్ని చూసి, అత్తింటివారు ఆమెను మందలించేవారని, వడిబియ్యం తెచ్చిన అనంతరం ఆ ఇంట్లో మగ పిల్లవాడు మరణించడం, పశువులు చనిపోవడం వంటి అనర్థాలు జరిగేవని చరిత్ర చెబుతుంది. ఇలా ప్రతిసారీ జరగడంతో ఆ అమ్మాయి కోపంతో వడిబియ్యంలోని బొమ్మను విసిరి పారేసింది. ఆ బొమ్మ గాడిపాట్లో పడడం, చెక్క బొమ్మ రూపంలోని స్వామికి పూనకం రావడం జరిగి, నేను ఇక్కడే వెలుస్తానని చెప్పడంతో యజమానులు ఆ ఇంటిని రంగనాజస్వామికి వదిలివేశారు. నాటి నుంచి నేటి వరకు అక్కడే రంగనాథస్వామి కొలువై నిత్య పూజలందుకుంటున్నారు.

**ఉత్సవ కార్యక్రమాలు :** ఈ నెల 6 తేదీన పూలసఫార ఉత్సవం, 7 న సింహవాహన సేవ, 8 న హంసవాహన సేవ, 9 న శేషవాహన సేవ (నాగేంద్రుని సేవ), 10 న హనుమద్వాహన సేవ, 11 న గరుడోత్సవం, 12న గజవాహన సేవ, 13న రదజోత్సవం, 14 అశ్వ వాహనసేవ (పారువేట) 15 తేదీన వసంతోత్సవం(తీర్ధావళి) నిర్వహిస్తున్నట్లు



దేవస్థానం కమిటీ తెలిపింది.

**కలవ లేక కళ తప్పుతున్న జాతర :** ప్రసిద్ధి చెందిన తర్తూరు తిరుణాలలో రైతులకు ఉపయోగపడే చిన్న వస్తువు నుంచి పెద్ద వస్తువుల వరకు లభిస్తుండడంతో ఇది రైతు జాతరగా పేరొందింది. అయితే అటవీశాఖ అధికారులు అక్రమ కలప నిల్వలపై దాడులను ముమ్మరం చేయడంతో వ్యవసాయ సామాగ్రి భారీగా తగ్గిపోయింది. దీంతో జాతర కళ తప్పినట్లైంది. ఒకప్పుడు నెలరోజుల పాటు జరిగే జాతర నేడు వారం రోజులు కూడా జరుగడం గగనమైపోయింది.

# అకాలవర్షానికి.. తడిసిముద్దైన మొక్కజొన్న

– ఆందోళన చెందుతున్న రైతులు – 12.9 మిల్లీమీటర్ల వర్షం నమోదు

**పగిడ్యాల, ఏప్రిల్ 4,ప్రభాతవార్త**

పగిడ్యాల మండలంలో గురువారం అకాలవర్షానికి మొక్కజొన్నపంట తడిసి ముద్దైపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట నూర్పిండి అనంతరం ఆరబెట్టారు. ఈనేపథ్యంలో గురువారం రాత్రి గురిసిన వర్షానికి మొక జొన్న తడిసిపోవడంతో పంట చేతికి వచ్చిన నేపథయంలో ఆకాలవర్షంవల్ల తీవ్ర నష్టం వాటిల్లినట్ల రైతులు తెలిపారు. పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలో 12.9మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. మండల కేంద్రమైన పగిడ్యాలలోని ఏపి మోడల్ స్కూల్ ఆవవరణంతోపాటు ఎక్కడ ఖాళీ స్థలం వుంటే అక్కడ రైతులు మొక్కజన్న పంటనూర్పిడి చేసి ఆరబెట్టడం జరిగింది. అయితే వర్షం కారణంతో మొక్కజొన్న పంట తడిసిపోవడంతో నష్టంవాటిల్లినట్లు బీరవోలు గ్రామానికి చెందిన రైతులు బోయ బొజన్న, కుమ్మరి శివన్న రైతులు తెలిపారు. ఒక్కొక్కరం నాలుగు ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగుచేయడం జరిగిందన్నారు. అశాజనకంగా మొక్కజొన్న దిగుబడి



వచ్చిదనీ, అయితే వర్షంవల్ల పంటపూర్తిగా తడిసిపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు. మూల్గేనక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతుల పరిస్థితి నెలకొందనీ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకుని అకాలవర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనావుందనీ రైతు సంఘాల నాయకులు కోరారు.

## ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్‌కిట్లు అందజేసిన జిల్లాఎస్పి



**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా ఎస్పి అదిరాజ్‌సింగ్‌రాణా ఆధ్వర్యంలో సిబ్బంది సంక్షేమం కోసం వేసవికాలంలో ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ పాయింట్లలలో మండుతున్న ఎండల్లో వేసవితాపానికి తట్టుకుని సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి, ఎండవేడిమి వలన ఎలాంటి అనారోగ్యసమస్యలు, వడదెబ్బకు గురికాకుండ ఉండేందుకు సమ్మర్‌కిట్లను జిల్లా ఎస్పి అదిరాజ్‌సింగ్‌రాణా శుక్రవారం అందజేశారు. నంద్యాల కాత్యాయని మెడికల్‌స్టోర్, సెవెన్‌హిల్స్ హాస్పిటల్ ఛైర్మన్ మారుతికుమార్ సౌజన్యంతో సిబ్బందికి నాణ్యమైన మిల్టన్‌సెల్లో వాటర్‌బాటిల్, కళ్లజోడు, క్యాప్, సన్‌స్క్రీన్ క్రీమ్, ఎలక్ట్రోల్ ప్యాకెట్లు, వారిని క్యారీ చేయడానికి బ్యాగ్‌ను నంద్యాల జిల్లా కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి అందజేశారు. ఈ కిట్లను అందజేసిన కాత్యాయని మెడికల్‌స్టోర్, సెవెన్‌హిల్స్ హాస్పిటల్ ఛైర్మన్ మారుతికుమార్‌కు పోలీసుశాఖ తరపున జిల్లా ఎస్పి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఎస్పితో పాటు సెవెన్‌హిల్స్ హాస్పిటల్ ఛైర్మన్ మారుతికుమార్, సెవెన్‌హిల్స్ హాస్పిటల్ డైరెక్టర్ సుధామోహన్‌రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునగుప్తా, సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరుసులో పాల్గొన్న ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాంపురం గ్రామంలో హజరత్ సయ్యద్ గోకర్‌వలి దాదా సాహెబ్ ఉరుసు మహోత్సవంలో శుక్రవారం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.ముందుగా ఎంఎల్‌ఏకు పీఠాధిపతి ఖాదర్‌భాష ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎంఎల్‌ఏ గోకర్‌వలి సాహెబ్ దర్గాను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.తమ మొక్కులను తీర్చుకున్నారు.దర్గా కమిటీ సభ్యులు ఎంఎల్‌ఏను ఘనంగా సన్మానించారు.


## వైభవంగా శ్రీ సుంకులాపరమేశ్వరి జంబులాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

**బేతంచెర్ల, ఏప్రిల్4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మండ్లవానిపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయాల నందు శ్రీ సుంకులాపరమేశ్వరి, శ్రీ జంబులాపరమేశ్వరి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు వేదపండితులు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చివరిగా యంత్ర ప్రతిష్ఠ అనంతరం విగ్రహాలను ప్రతిష్ఠించారు. బలిదాన కార్యక్రమం నిర్వహించి సంపూర్ణ పూర్ణాహుతి, ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ముగించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లఉ మొక్కులు చెల్లించుకున్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్4, ప్రభాతవార్త:**

మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మదన్‌మోహన్ యాదవ్ గత నెల 31న గ్రామానికి చెందిన టీడీపీ అనుచరుల దాడిలో తీవ్రంగా గాయపడడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించిన జరిగిన సంఘటన వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. యనకండ్ల గ్రామ వైసీపీ నాయకులు కోదూరు రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలులో చోరి

**వెల్దుర్తి,ఏప్రిల్4,ప్రభాతవార్త :** మండలంలోని బోగోలు రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న రైలులో గుర్తుతెలియని వ్యక్తులు ఇద్దరు మహిళల మెడలోని బంగారు గొలుసులు దొంగిలించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.తిరుపతి నుంచి కాచిగూడకు వెళ్తున్న వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు క్రాసింగ్ ఉండడంతో బోగోలు రైల్వేస్టేషన్‌లో రైల్వే అధికారులు ఆపారు.దీంతో ఆ రైలులోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి అదే రైలులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళల మెడలోని బంగారు గొలుసులు(చైన్లు) లాక్కొని పరారైనట్లు తెలిసింది.బాధితులు ఈ చోరిపై కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఆదర్శ రైతు చేతికి మార్కెట్‌యార్డు పగ్గాలు

: మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డిని వరించిన చైర్మన్ పదవి



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

నందికొట్కూరు మార్కెట్‌యార్డు పదవి అనగానే సంచలనాలకు పెట్టింది పేరు. అ పదవికి పార్టీలక తీతంగా విపరీతమైన పోటీ ఉంటుంది. స్వపక్షంలో కూడా వైరి పక్షాన్ని సృష్టించే సత్తా మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవికి ఉందంటే అతిశయోక్తి లేదు. ఎన్నో మలుపులు, ఎత్తులు పైఎత్తులతో పలు ఊహాగాలకు తెర లేపిన మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి ఎట్టకేలకు నందికొట్కూరు మండలం 10.బొల్లవరం గ్రామానికి చెందిన అదర్శ రైతు, ఇంజనీర్, మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డికి వరించినట్లు కూటమి ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన జాబితాతో ఎంతో ఉత్కంఠతకు తెర దించినట్లు అయ్యింది. ఈ సందర్భంగా వీరం ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం రైతును అభివృద్ధి బాటలో నడిపించాలనే మనస్తత్వం గల కుటుంబం మాది. సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన తాను ఉద్యోగం కోసం వెళ్లకుండా చిన్నప్పటి నుంచి వ్యవసాయంపై మక్కువతో తన పూర్వీకుల నుంచి చేస్తున్న వ్యవసాయాన్ని కొనసాగిస్తూ వచ్చానన్నారు. తన తండ్రి డాక్టర్ వీరం శివరామిరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గంలోని నిరుపేదలకు వైద్యం చేస్తూ ఎంతో సేవ చేశారని, అయన నుంచే తనకు సేవాగుణం అలవడిందన్నారు. 1994 సంవత్సరంలో మాంద్ర గిడ్డారెడ్డి ప్రోత్భలంతో రాజకీయాల్లోకి అడుగులు వేశానని, అయన తనయులు మాంద్ర శివానందరెడ్డి, మాంద్ర లింగారెడ్డిల సహకారంతో 2014 – 2019 వరకు నందికొట్కూరు ఎంపీపీగా పని చేశానన్నారు. ఎంపీపీగా పని చేసిన సమయంలో నేటి, నాటి సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో జరిగిన పలు బహిరంగసభల్లో తనకు మాట్లాడే అవకాశం లభించిందన్నారు. తెదేపా పటిష్టత కోసం పార్టీ అదేశాల మేరకు పని చేశానన్నారు. ఊహ తెలిసినప్పటి నుంచి వ్యవసాయంపై మక్కువ ఉన్న



తనకు కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి సంబంధించిన మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి కట్టబెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతు అభివృద్ధి చెందిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని, అందరి సహాయ సహకారాలతో మార్కెట్‌యార్డుకు వన్నె తెచ్చేలా రైతాంగానికి అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఛైర్మన్ బాధ్యతలు కల్పించిన సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు, నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాంద్ర శివానందరెడ్డికి, తెదేపా నాయకురాలు మాంద్ర ఉమాదేవికి, మాంద్ర లింగారెడ్డికి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు, నా సహచర టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, నన్ను ప్రోత్సహించిన వారందరికీ ప్రసాదరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సరైన వ్యక్తికి మార్కెట్‌యార్డు పగ్గాలు దక్కాయని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఈ సందర్భంగా వీరం ప్రసాదరెడ్డికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య శుభాకాంక్షలు తెలిపారు. వీరం ప్రసాదరెడ్డికి మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి దక్కడంతో నియోజకవర్గంలోని అయా గ్రామాల్లో తెదేపా నేతలు సంబరాలు జరుపుకున్నారు.

## నంద్యాల సబ్‌డివిజన్‌లో 30పోలీస్‌యాక్టు అమలు

– నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్‌పి మందజావళి

**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, నంద్యాల పట్టణంలోని అన్నిపోలీస్‌స్టేషన్ల పరిధిలోను, మహానంది, బండి ఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం, గడివేముల పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30పోలీసుయాక్ట అమలులో ఉందని నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్‌పి మందజావళి గురువారం తెలిపారు. సభలు సమావేశాలు, ర్యాలీలు, ఉత్సవాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించే వారు తప్పనిసరిగా అనుమతి పొందాలని సూచించారు. సభలు, ఊరేగింపులు, బహిరంగ సభలను నియంత్రించకపోతే శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతో పాటు ప్రజాజీవనానికి ఇబ్బంది కలుగుతుందన్నారు. అలాగే ప్రజా ఆస్తులకు భంగం వాటిల్లే అవకాశం ఉందన్నారు. 30పోలీసుయాక్టునకు సంబంధించి నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా చట్టవిరుద్ధంగా పరిగణిస్తామన్నారు. అలాగే ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. 30యాక్టును ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవని మందజావళి తెలిపారు.

## రణమండలకొండలో ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

– 350 లీటర్ల బెల్లంఊట ధ్వంసం – 10 లీటర్ల సారా స్వాధీనం

– ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్

**ఆదోనిలీగల్, ఏప్రిల్04, ప్రభాతవార్త;**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయ 2.0లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని రణమండల కొండలో 350 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలిపారు. అలాగే 10 లీటర్ల నాటుసారాను కూడా సీజ్ చేశామన్నారు. ఇందులో నిందితుడు బోయ హరికృష్ణను గురి ఒచినట్లు చెప్పారు. సారా తయారీకి సహకరించిన ఐదు మంది బెల్లం ట్రేడర్స్‌పై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ ముందు హాజరు పరిచామన్నారు. ఎవరైనా ప్రజారోగ్యానికి హాని కలిగించే సారాను తయారు చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. అలాగే జిల్లా బహిష్కరణ చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాలవర్షం.. అపార నష్టం..!



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 4, ప్రభాతవార్తః**

పాములపాడు మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అకాలవర్షానికి రైతన్నలకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని వివిధ గ్రామాల్లో పొగాకు, మొక్కజొన్న, మిరప చేతికి పంటలు నాని తీవ్ర నష్టం వాటిల్లింది. పాములపాడు గ్రామానికి చెందిన కోట్ల నాగమల్లారెడ్డి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. 6 ఎకరాల్లో పొగాకు పంట పూర్తిగా నానిపోవడంతో 20 క్వింటాళ్ళకు పొగాకు దాదాపు రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ఇదే రైతు 8 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేసి అరబోసిన 280 క్వింటాళ్ళ మొక్కజొన్న నానడంతో తీవ్రంగా నష్టం వాటిల్లింది. అకాలవర్షంతో మండలంలో అక్కడక్కడ మిరప రైతులు కూడ అరబోసిన మిరప పంట నాని పూర్తిగా దెబ్బతింది. ప్రధానంగా నాగ మల్లారెడ్డి తీవ్ర నష్టం వాటిల్లింది. రైతు ప్రభుత్వం అదుకోవాలని కోరారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫేక్ కాల్స్ నమ్మొద్దు

–నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః**



కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ రుసుంలను చెల్లించాలని కొందరు అజ్ఞాత వ్యక్తులు వాణిజ్య దుకాణాదారులకు కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటి నుండి వాణిజ్యం దుకాణాదారులు జాగ్రత్తగా వుండాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సూచించారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో వాణిజ్య దుకాణాదారులు తమకు సుపరితమైన శానిటేషన్ సెక్రెటరీ వ్యక్తుల ద్వారా మాత్రమే ట్రేడ్ లైసెన్స్ రుసుంలను చెల్లించి రసుదు పొందాలని సూచించారు. 6304326727 ఈ నంబర్ లేదా ఇతర ఏ నంబర్‌తో నైనా అజ్ఞాత వ్యక్తులు కాల్‌చేసి అధికారులమని చెబితే దానిని నమ్మొద్దని తొందరపడి ఫోన్ పే, గుగూల్ పే వంటి లావాదేవిలు సైతం చేయవద్దని పేర్కొన్నారు. ఏదైనా అటువంటి కాల్స్ వస్తే నగరపాలక సంస్థ కార్యాలయంలోని నిర్ధారించుకోవాలని కమిషనర్ దుకాణాదారులను కోరారు.

## ఆగని వాల్టా చట్ట ఉల్లంఘన..!

– యథేచ్ఛగా చెట్ల నరికివేత

– అటువైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం



**బేతంచెర్ల, ఏప్రిల్4, ప్రభాతవార్త:**

రోజు రోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యంతో మానవ మనుగడే ప్రశ్నార్థకమంటూ చెట్లను పెంచడమే శరణ్యమని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రతి సంవత్సరం పచ్చదనం పెంపుదలంటూ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుతా ్వలు, అధికార యంత్రాంగం చెట్లను కాపాడేందుకు తెచ్చిన వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా రోజుల తరబడి ప్రధాన రహదారుల పక్కన్నే చెట్లను నరికివేస్తున్నా అటువైపు అధికార యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం చర్చనీయాంశంగా మారింది. బేతంచెర్ల పట్టణ సమీపంలోని పెద్దమడల్ సమీపంలో గల వృక్షాలను వారం రోజులపాటు అక్రమార్కులు పట్టపగలే యథేచ్ఛగా నరికివేస్తున్నారన్న విషయాన్ని పత్రికలు అధికారులకు కళ్ల ముందుంచినా అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎన్‌హెచ్ 340బీ రహదారి పక్కన్నే యథేచ్ఛగా మామిడి, చింత, ఇతర చెట్లను పట్టపగలే నరికివేసి ట్రాక్టర్లల్లో పట్టణంలోని ప్రధాన రహదారి గుండా తరలిస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల అధికారుల పై జనం విస్తుపోతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మండలంలో వాల్టా చట్టం అమలయ్యే విధంగా చర్యలు చేపట్టి చెట్లను కాపాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



## డాప్ అవుట్ అవుతున్న విద్యార్థులను బడిలోకి రప్పించేందుకు యాక్షన్ ప్లాన్


: ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** డివిజన్లో స్కూల్ డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థులను బడిలోకి రావటానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో విద్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ వెల్ఫేర్ , కె.జి.బి.వి హాస్టల్ అధికారులతో కలిసి సమక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్లో ఎక్కువగా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి స్కూల్లో చేర్పించే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వివిధ కారణాల చేత విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఆ విద్యార్థులను గుర్తించి వారిని ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించి వారికి పరీక్షలో ఉత్తీర్ణుల అయ్యేంతట్టుగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజన్లో ఏర్పాటుచేసిన సీజనల్ హాస్టల్ ను మండల విద్యాశాఖ అధికారులు ఎప్పటి అప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివృత్తి చేసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టల్లో, విద్యాసంస్థల వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఎల్పిఒ నూర్జహాన్, డిప్యూటీ డి.ఈ.ఓ వెంకట రమణ రెడ్డి, బి.సి. వెల్ఫేర్ అధికారి రాజు కుళాయప్ప తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య పై సీఐ విచారణ

**కొలిమిగుండ్ల, ఏప్రిల్4, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో గురువారం ఆత్మహత్య చేసుకున్న ఉమ్మడి వెంకట రామిరెడ్డి మృతిపై కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ మేరకు సీఐ రమేష్ బాబు గ్రామానికి చేరుకుని మృతుడి ఇంటిని పరిశీలించి చుట్టుల నివాసముంటున్న వారిని విచారించి మృతికి గల కారణాలను సీఐ తెలుసుకున్నారు. ఈ మేరకు మృతుడికి ఆర్థిక సమస్యలు ఏమైనా ఉన్నాయా లేదా ఇతర కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడ అనే విషయాలను విచారణ చేస్తున్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి.. మంత్రి బీసీ దంపతుల ఏర్పాట్లు

- భారీ సెట్టింగ్‌లతో కళ్యాణ వేదిక
- 2వేల మంది తిలకించేలా సభాస్థలి
- 5వేల మందికి అన్నప్రసాద వితరణ

**బనగానపల్లె, ఏప్రిల్4, ప్రభాతవార్త:**

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇందిరారెడ్డి దంపతులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని బీసీ జనార్దన్‌రెడ్డి దంపతులు ఆదేశాలు ఇవ్వడంతో వారి పనివారు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 6వ తేదిన శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా, ఊరురా, వాడవాడలా, గ్రామ గ్రామనా శ్రీరామనవమి ఉత్సవాలు వేడుకగా జరపడం



అనాదిగా వస్తుంది. గతంలో కంటే కనివిని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించే ఏర్పాట్లు ఉండేలా బీసీ దంపతులు సంకల్పించారు. ఈ ఏడాది జనవరి 10వ తేదిన కొండపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భారీ వెంకటేశ్వరస్వామి నమునా ఆలయాన్ని ఏర్పాటు చేసి అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించి పట్టణ ప్రజల ప్రశంశాలు పొందారు. మంత్రి బీసీ దంపతులు ఇప్పుడు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తమ సొంత ఖర్చుతో భారీ నమునాలతో దశావతారల కళ్యాణవేదిక, కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్దఎత్తున తరలివచ్చే భక్తుల కోసం 2వేల మంది కూర్చోని తిలకించేలా జర్మన్‌షెడ్ సభాస్థలి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. కళ్యాణం అనంతరం సుమారు 5వేల మందికి అన్నప్రసాద వితరణ సైతం మంత్రి బీసీ దంపతుల ఖర్చుతో చేపట్టనున్నారు.